SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 26 మార్చి 2022

మహిళా సాధికారత, ఆర్థికాభివృద్ధే జనసేన లక్ష్యం – శ్రీ నాదెండ్ల మనోహర్

మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా జనసేన పార్టీ కృషి చేస్తోందని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వెల్లడించారు. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాల మేరకు మహిళా శక్తిని మరింత ముందుకు తీసుకెళ్లేలా కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతుందని వివరించారు.

ప్రతి జిల్లాలో మహిళలకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తామని, క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పనిచేసే వీరమహిళలకు కమిటీల్లో పెద్దపీట వేస్తామని చెప్పారు. వీరమహిళ విభాగం ప్రాంతీయ కమిటీలతో శుక్రవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ పరంగా చేయనున్న భవిష్యత్తు కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... “ గ్రామీణ భారతదేశంలో ఇప్పటికీ 70 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయాన్నే నమ్ముకొని జీవిస్తున్నారు. శ్రమను ఎక్కువగా ధారపోసేది వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పనుల్లోనే. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా , కష్టాలకు ఓర్చి, కన్నీటిని దిగమింగి కన్నబిడ్డల చదువుల కోసం ఆరుగాలం కష్టపడుతుంటారు. పొదుపు సంఘాల ద్వారా రుణాలు తీసుకొని వాటిని ఠంచనుగా చెల్లించడంలోనూ మన రాష్ట్ర మహిళలదే రికార్డు.

ఆర్గానిక్ ఫార్మింగ్, గ్రీన్ హౌస్ వంటి పథకాలను ప్రోత్సహించండి:

మహిళ అభ్యున్నతికి జనసేన పార్టీ వీర మహిళ విభాగం కృషి చేయాలి. ఇందులో భాగంగా గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళలను గుర్తించి వారికి అన్ని రకాలుగా సాయపడుతూ స్వశక్తితో నిలబడే విధంగా కృషి చేయాలి. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్గానిక్ ఫార్మింగ్, పూలు, కూరగాయల పెంపకం, గ్రీన్ హౌస్ ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఏడాది వారికి రూ. 75 వేల నుంచి లక్ష రూపాయలు అదనపు ఆదాయం సమకూరేటట్లు చేయాలి. జిల్లాకో గ్రామంలో దీనిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలి. అవసరమైతే ఆదర్శ రైతుల అనుభవాలు, సైంటిస్టుల సలహాలను కూడా తీసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బాధ్యతలు తీసుకోవాలి. వారం రోజుల్లో దీనిపై ప్లాన్ రెడీ చేసుకోవాలని సూచించారు.

PAWAN KALYAN LEARNING CENTER
FOR HUMAN EXCELLENCE

నిస్వార్థ వీర మహిళలకు పెద్దపీట :

ప్రతి జిల్లా అధ్యక్షుడికి ఒక కమిటీ ఉన్నట్లు.. ప్రతి జిల్లా మహిళా అధ్యక్షురాలుకు కూడా ఒక కమిటీ ఉంటుంది. జిల్లా మహిళ అధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎవరనేది అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయిస్తారు. కష్టపడే మనస్తత్వం, పనితీరు, మండలాల్లో పర్యటిస్తారా? లేదా? పార్టీ కోసం ఎంత వరకు సమయం కేటాయించగలరు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లా మహిళ అధ్యక్షులు, మండల అధ్యక్షుల నియామకాలు జరుగుతాయి. ముఖ్యంగా పార్టీ కోసం క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పనిచేసే వీర మహిళలకు ఈ కమిటీల్లో పెద్దపీట వేస్తాం. మహిళల పనితీరును బట్టి వారిని కేవలం మహిళా కమిటీలకే పరిమితం చేయకుండా మెయిన్ కమిటీల్లో కూడా స్థానం కల్పిస్తాం. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఈ నియమాకాలు ఉంటాయి” అన్నారు.

పోలవరం నియోజకవర్గంలో జనంలో జనసేన

శతఘ్ని న్యూస్: పోలవరం చిర్రి బాలరాజు పర్యటన వివరాలు, ఉదయం 9 గంటలకి రెడ్డి నాగం పాలెం వెళ్లే రోడ్డులో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. రెడ్డి నాగం పాలెం రోడ్డు చాల అధ్వానంగా ఉందని చూసి సంబందిత అధికారులతో మాట్లాడారు. జిల్లెలగూడెం పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో పర్యటించారు. చిర్రి బాలరాజు చిరకాల మిత్రుడు జిఎస్ రెడ్డి ని కలిసి కాసేపు మాట్లాడడం జరిగింది. త్వరలో పెళ్లి చేసుకోబోతున్న గిన్నెపల్లి సమరసింహారెడ్డి ఇంటికి వెళ్లి అభినందనలు తెలియజేయడం జరిగింది. కోయనాగం పాలెం మానుగోపాల గ్రామాల్లో పర్యటించి అక్కడ సమస్యలు ఏంటో తెలుసుకున్నారు. పెడరాల గ్రామంలో అక్కడ ప్రజలతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వయించారు. అక్కడ అనేక సమస్యలు ఉన్నాయని తెలుసుకున్నారు. పాత కుంకాలలో తుఫాన్ వల్ల శేఖర్ ఇల్లు కూలిపోయింది అని తెలుసుకుని వారికి కొంత మొత్తం డబ్బు ఇచ్చి, వారి కుటుంబానికి అండగా ఉంటాం అని తెలియ చేసారు. ముత్యాల రావు పేట గ్రామాన్ని సందర్శించారు. నాయకులు కోటం లక్ష్మణరావు ఇంటికి వెళ్లి కాసేపు మాట్లాడడం జరిగింది. జిల్లెల గూడెం పరిధిలో నీ గ్రామాల వారికి బస్సు సౌకార్యం లేదని, తాగునీరు, డ్రైనేజీ సమస్య, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే అందజేయాలని పంచాయతీ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు గుణపర్తి సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, పట్టిసీమ గ్రామ అధ్యక్షుడు కరిబండి రాజు, నాయకులు కోటం లక్ష్మణరావు, సిద్దన రామ కృష్ణ, తోట మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాము, కురసం రమేష్, ప్రధాన కార్యదర్శులు చీకట్ల సాయి కృష్ణ మూర్తి, మామిడిపల్లి ప్రసాద్, కాకి అయ్యప్ప, తుర్రం రమేష్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 26 మార్చి 2022

కప్పలదొడ్డి ఇసుక దొంగలు ఎవరు?

శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో యదేచ్ఛగా అక్రమ మైనింగ్ జరుగుతుంది. ప్రతిరోజు వందలకొద్దీ టిప్పర్లతో ఇసుక అక్రమంగా తిసుకుపోతున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ సిబ్బంది అ చుట్టుపక్కలకు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే జోగి రమేష్ అండదండలతోనే ఈ వ్యవహారం అంతా జరుగుతుంది అనేది బహిరంగ రహస్యం. మైనింగ్ చేస్తున్న భూమి ప్రభుత్వ భూమి. స్థానిక ఎస్సీలకు ప్రభుత్వం గతంలో బి ఫారం పట్టాలు ఇవ్వడం జరిగింది. భూమిని సాగు చేసుకునే హక్కే తప్ప అమ్ముకునే హక్కు లేదు. కానీ మొదటిగా కప్పలదొడ్డి వార్డు నెంబరు దగ్గర్నుండి అర ఎకరం భూమి కొనుగోలు చేసి మైనింగ్ ప్రారంభించి, పక్కన ఉన్న అమాయకపు రైతులను నయానో, భయానో వారి దారిలోకి తెచ్చుకొని ఆ భూమిని కూడా స్వాధీనపరచుకొని అక్రమ మైనింగ్ కొనసాగిస్తున్నారు. మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా 15 నుండి 20 ఫీట్ల లోతుకు ఇసుకను తవ్వుతూ పంటపొలాలను చెరువులు మాద్రి చేస్తున్నారు. దీంతో పక్క రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇసుకను 24 గంటలు అక్రమ రవాణా చేస్తూనే ఉన్నారు. ఈ టిప్పర్లు కూడా కప్పలదొడ్డి గ్రామంలో నుండి వెళ్లడం ద్వారా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జోగి రమేష్ ఎమ్మెల్యే అయినప్పటి నుండి పెడన నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో విపరీతమైన అక్రమ ఇసుక దందా జరుగుతుంది. రోజువారి వేలకొద్దీ టిప్పర్ లతో ఇసుకను నియోజకవర్గని దాటించి వేస్తున్నారు. ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. ఒక సామాన్యుడికి తన ఇంటి నిర్మాణ అవసరాల కోసమో, లేక తన పశువుల పాక భరత్ కోసమో ఒక్క ట్రాక్టర్ మట్టి కావాలనా సవాలక్ష నిబంధనలు చెప్పే రెవెన్యూ అధికారులు, ఇన్ని వేల టిప్పర్ ఇసుకను అక్రమంగా తరలించుకు పోతుంటే కళ్లప్పగించి చోద్యం చూస్తున్నారు. మన నియోజకవర్గం తీర ప్రాంతం. ఇప్పటికే మంచినీటి బావులు కలుషితమై ఉప్పు నీరుగా మారాయి. ఇదే రకంగా అక్రమ మైనింగ్ జరుపుతూ ఇసుకను తరలించినా ఎడల రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం పెను ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైనా నిద్రావస్థలో ఉన్న రెవెన్యూ వ్యవస్థ మేల్కొని ఇసుక అక్రమ మైనింగ్ను అరికట్టి, ఇసుక బకాసురుల నిజస్వరూపాన్ని బయటపెట్టాలి అని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుందని పెడన నియోజకవర్గం జనసేన నాయకులు ఎస్ వి బాబు సమ్మెట అన్నారు.

గర్భాన ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వ అవగాహన కార్యక్రమం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు "యరకరాయపురం" గ్రామంలో ఇటుక పని చేసుకుంటున్న కుమ్మరి వృత్తి వాళ్లకు క్రియాశీలక సభ్యత్వం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, మరియు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిరంతరం తపిస్తూ పార్టీలో సభ్యుల క్షేమం కోసం పెద్ద మనసుతో ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అలాగే గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ.. జనసేన పార్టీ వైపు మొగ్గు చూపుతున్న ప్రజలకు క్రియాశీలక సభ్యులు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రమిచ్చిన పోలిశెట్టి

శతఘ్ని న్యూస్: రామచంద్రపురం పట్టణము 20వ వార్డు హౌసింగ్ బోర్డు ఎల్.ఐ.జి కాలనీలోని ప్రజలంతా రోడ్డు సమస్య వల్ల స్కూల్ కి వెళ్ళే చిన్న పిల్లలు, పెద్దవాళ్లు, మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈరోడ్డు గత కొన్ని సంవత్సరముల ముందు నుండి వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా మునిగిపోయి డ్రైనేజీ నీళ్లు ఇళ్ళలోకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కలుషితమైన నీరు రోడ్లపై నిలవ ఉండడం వలన చిన్న పిల్లలు తరచుగా వీధులలో తిరుగుతూ ఉండడం వల్ల డెంగ్యూ మలేరియా వ్యాధుల భారినపడుతున్నారు. ఈ రోడ్డు యొక్క పరిస్థితి గత 10 సంవత్సరాల నుండి పట్టించుకోనిపరిస్థితి. అక్కడున్న ప్రజలు అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసిన వారు ఈ రోడ్డును వేయడం లేదని తెలియజేయడం జరిగింది... తక్షణమే ఈ వీధిలో పల్లంగా ఉన్న ఈ రోడ్డును ఎత్తుగా చేసి నీరు రోడ్ల పై నిల్వ ఉండకుండా ప్రజల యొక్క అభ్యర్ధన మేరకు తక్షణమే రోడ్డు వేయవలసిందిగా మున్సిపల్ కమీషనర్ ని కోరుచున్నాను. అంతేకాకుండా ఈ ఎల్.ఐ.జి కాలనీలో పందులు స్వైర విహారం చేస్తూ చుట్టుప్రక్కల ఉన్న చిన్న పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు.వాటిపై తక్షణ చర్యలు తీసుకొని వాటిని వేరే ప్రదేశానికి తరలించాలని మున్సిపల్ కమిషనర్ ని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు బుంగరాజు సంపత్ సత్యనారాయణ మూర్తి రామచంద్రపురం పట్టణం మూడో వార్డు కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, నంబులనాగు, వడ్డీ సత్తి బాబు, రాంబాబు నాయుడు, కొలగాని సతీష్, పోలిశెట్టి మణికంఠ స్వామి తదితర హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎంప్లాయిస్ పాల్గొనడం జరిగింది.

జనసేన పీఏసీ సభ్యులు నాగబాబును మర్యాదపూర్వకంగా కలసిన సారే ఓబులేషు నాయుడు

శతఘ్ని న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం, కొమరోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు సారే ఓబులేషు నాయుడు గురువారం రాత్రి హైదరాబాద్ శిల్పకళా వేదికగా జరిగిన "నేతాజీ" పుస్తక సమీక్షా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జనసేన పీఏసీ సభ్యులు నాగబాబు ఇంటికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మా యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని.. కొమరోలు మండలంలో ప్రజలకు అండగా ఉంటూ.. జనసేన భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

సేవాగుణం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలి : జనసేన నాయకులు రాహుల్ సాగర్

శతఘ్ని న్యూస్: రామ్ చరణ్, ఎన్టీఆర్ నటించిన త్రిబుల్ ఆర్ సినిమా మరియు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా ఎమ్మిగనూర్ తాలూకా మెగాఫ్యాన్స్ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక మానసిక వికలాంగుల కేంద్రం నందు పాలు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ సినిమా త్రిబుల్ ఆర్ అని కొనియాడారు. రాజమౌళి గారి దర్శకత్వంలో మా అభిమాన నటుడు రామ్ చరణ్ హీరోగా మరెన్నో సినిమా రావాలని సినిమాలన్నీ ఘన విజయం సాధించాలని ఆశాభావం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో రమేష్, రామంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 26 మార్చి 2022

కొదమ గూడా గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చండి: మురళి

శతఘ్ని న్యూస్: కొండిబ పంచాయతీ, కొదమ గూడా గ్రామంలో సుమారు మూడు నెలలుగా.. మంచినీటి సరఫరా లేక గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతూ.. కలుషితమైన నీటిని తాగడం వలన గిరిజనులు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. ఈ విషయంపై జనసేన పార్టీ నాయకుడు మురళి.. గిరిజనులకు అండగా మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులను గమనించి ఇప్పటికైనా అధికారులు స్పందించాలని తెలిపారు.. లేనియెడల ఇందుకు నిరసనగా సోమవారం నాడు మండల కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరియు గ్రామస్తులతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొర్రా ప్రవీణ్, గుజ్జల మంగళ, దండుసేన నవీన్ కుమార్, కిల్లో ప్రభాకర్, వీర మహిళ, రత్న ప్రియా, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

కిరాణా షాపు ప్రారంభోత్సవంలో జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కర్నూల్ జిల్లా, కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామంలో శుక్రవారం ఉదయం కొత్త కిరాణా షాపు ప్రారంభించడం జరిగింది ఇందులో ముఖ్య అతిధిగా జనసేన పార్టీ నాయకులు ఎస్.గి ఇక్బాల్ మరియు జనసైనికులు మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

జనసైనికుడు విష్ణుమొలకల శ్రీనివాసరావు కు శ్రద్ధాంజలి

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గుంటూరు జిల్లా, వేమూరు మండలం, వేమూరు నియోజకవర్గం, చావలి గ్రామానికి చెందిన జనసైనికుడు శ్రీ విష్ణుమొలకల శ్రీనివాసరావు మరణించారు. రోజువారి వృత్తి అనంతరం ఇంటికి బయలుదేరిన మన జన సైనికుడు విష్ణుమొలకల శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు కుక్క అడ్డం వచ్చే సరికి ఆ కుక్కని తప్పించబోయి బైకు స్కిడ్ అయ్యి.. కింద పడే సరికి తలకి బలమైన దెబ్బ తగలడం వలన ప్రాణాలు కోల్పోయారు.. జనసేన పార్టీ తరపున వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

శ్రీశ్రీశ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవాలలో ఎన్ని రాజు

శతఘ్ని న్యూస్: రాజాం, రేగిడి మండలం లచ్చన వలస గ్రామ జనసైనికుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవానికి రాజాం నియోజకవర్గ జనసేన నాయకులు ఎన్ని రాజు పాల్గొని, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేగిడి మండలం జనసైనికులు పాల్గొనడం జరిగింది.

మార్కాపురం జిల్లా సాధన కై సైకిల్ యాత్ర

శతఘ్ని న్యూస్: మార్కాపురం పట్టణం స్థానిక ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో భాగంగా జిల్లా సాధన సమితి నాయకులు మార్కాపురం జిల్లా సాధన కోసం సైకిల్ యాత్ర చేయుటకు నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా సాధన సమితి వైస్ ఛైర్మన్ మరియు జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్, జిల్లా సాధన సమితి ఛైర్మన్ కందుల నారాయణరెడ్డి, జిల్లా సాధన సమితి ట్రెజరర్ వక్కలగడ్డ మల్లికార్జున, జనసేనపార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, సీపీఐ పార్టీ నాయకులు అందే నాసరయ్య, కాసీం, సీపీఎం పార్టీ నాయకులు సోమయ్య, రఫీ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వేశపోగు సుదర్శన్ పాల్గొన్నారు.